
## 'చిల్లర' సమస్యలు

నేటి మన నిత్యజీవితంలో "చిల్లర డబ్బు' ఒక పెద్ద సమస్యగా తయారయింది. ఈ సమస్యవల్ల అదనపు ఖర్చులు విపరీతంగా పెరిగిపోసాగాయి. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఈ సమస్యకు గురౌతున్నారు.

ఈ చిల్లర కొరత వలన మనం రోజూ ఎదుర్కొనే సమస్యలు, వాటివలన అయ్యే అదనపుఖర్చులు చూడండి—

కండక్టర్:— ఆ ఆ పైకిరండి బాబూ
టిక్కెట్ తీస్కోండి. టికెట్.
ప్రయాణీకుడు:— 'చీరాల' ఒకటివ్వండి.
కం. నాల్గురూపాయిల ముప్పై పైసలివ్వండి.
ప్ర. చిల్లర లేదు. ఇంద ఐదు.
కం. ఆ. ఇదిగో టికెట్.
ప్ర. మిగిలిన చిల్లర?
కం. లేదు.




కిళ్ళీ ఒకటి, ఒక చార్మినార్ ప్యాకెట్—
ఇవ్వు బాబూ.
ఎంత? పది రూపాయిలకా మా దగ్గర
చిల్లర లేదండి.
నా దగ్గరా లేదయ్యా. ఏం చెయ్యమంటావ్.

ఒక పని చెయ్యండి. ఆ మిగిలిన
డబ్బుకి కూడా సిగరెట్ ప్యాక్‌లు
తీస్కెళ్ళండి. ఎటూ కొనాలిగదా.
ఆ. తగలెయ్. చిల్లర లేనప్పుడు—
తప్పుతుందా.

* * *

ఆ. ఇంక రేట్లు చూడు బాబూ! మొత్తం
సరుకు లెంతయిందో
మొత్తం బిల్లు తొంభైరెండు రూపాయి
లయిందండి.
ఇదిగో తీసికో వంద
చిల్లర లేదు గురవుగారూ! ఆ ఎనిమిది
రూపాయిలకు కొత్తగా జీడిపప్పు
వచ్చాయి. తీస్కెళ్ళండి. ఇస్తున్నాను.
ఆ. సరే.
...ఇదీ వరస.

—బృందావనం లక్ష్మీనాథ్

## కాలమే దాటని కథలు

### అబ్బాయిలూ జాగ్రత్త

టక్! టక్ మని లయబద్ధంగా వినిపిస్తున్న హైహీల్సు శబ్దం ఒక్కసారి ఆగింది.

వెనక్కు తలతిప్పి చూసింది సురేఖ. గుండెలో




రాకెట్లు రయ్యిమన్నాయి.

వడివడిగా నడిచింది తడబడే కాళ్ళతో. అటు ఇటు చూస్తూ కలవరపడే కళ్ళు తరుగుతున్న దూరాన్ని గమనిస్తున్నాయి.

మొన్న ఒక్కడనుకొంటె ఈ రోజు నలుగు రయ్యారు. అతను మాత్రం మౌనంగానే వెంబడిస్తు న్నాడు ఎప్పటివలె.

మొదలెట్టారు మిగతావారు రోడ్డుపై గానకచేరి.

తరుగుతున్న దూరం పెంచుతున్నది వాళ్ళలో రోగం.

అడుగు దూరంలోకి వచ్చారన్న క్షణంలో మలుపు తిరిగింది.

అడుగులతోపాటే ఆగింది వాళ్ళ నోళ్ళలోని పాట.

అరక్షణంలో అందరి ముఖాలలో ఆశ్చర్యం.

నాలుగు పక్కల చూశారు. చక్రబంధంలో ఇరుక్కుపోయామనుకున్నారు లరడజను ఆడపోలీసుల్ని చూస్తూ!

అరదండాలు పడ్డాయి అందరికి. మరుక్షణంలో మంగలి ప్రత్యక్షమయ్యాడు.

అయిదు నిమిషాల తరువాత నెత్తురు చుక్కలు లేని ముఖాలతో వెనక్కు తిరగకుండా పరుగెత్తిన ఆ రుక్మి సహోదరులను చూస్తూ గొల్లుమన్నారు కాకి యూని ఫామ్ తీసేస్తున్న హాస్టల్ ఆడపిల్లలు!

—వసంతశ్రీ

## 'పెద్దవాళ్ళకు పెద్దవి, చిన్నవాళ్ళకు చిన్నవి'

సాయంత్రం ఆరుగంటలయింది. సుగుణ హడావుడిగా వంటింట్లోంచి డ్రాయింగ్ రూమ్‌లోనికి డ్రాయింగ్ రూములోనుంచి వంటింట్లోకి తిరుగుతూ తన కూతురు నాల్గవ పుట్టిన రోజుకి అరేంజ్‌మెంట్స్ చేస్తోంది. డ్రాయింగ్ రూము రంగు కాగితాలతో డెకరేట్ అయింది. మధ్యలో ఒక టేబిల్, దానిమీద క్రొవ్వొత్తులతో కేక్ చక్కగా అమర్చబడి వున్నాయి. సుగుణ భర్తరావు బంధుమిత్రులను వాళ్ళ చేతుల్లో ప్రజంటేషన్ పాకట్లు ఉన్నాయో లేవో పరికించి చిన్న చిరునవ్వుతో వాళ్ళని రిసీవ్ చేసుకుంటున్నాడు.

'హేపీ బర్త్‌డే టూ యూ! హేపీ బర్త్‌డే టూయూ! పాట, కేక్ కటింగ్ అన్నీ పూర్తయాయి. ఇక తిం కార్యక్రమం మొదలయింది. అందరూ సర్వ్ చేసి ప్లేట్లలో తిండిన్ని వాళ్ళవాళ్ళ బహుమతుల ఖూల్యంత




టాలీ చేసుకుంటున్నారు. ఇకపోతే అక్కడికి వచ్చి వారిలో పెద్ద శాల్తీలే కాక చిన్నపిల్లలు కూడా వున్నారు. ఈ హడావుడిలో రవి దృష్టి చిన్నవాళ్ళు తింటున్న లడ్డు లమీాద పడింది. వాటి సైజులో మార్పు గమనించాడు. అవి పెద్దవాళ్ళు తింటున్న లడ్డూలకంటె సైజ్‌లో చా చిన్నవిగా వున్నాయి.

తిండి కార్యక్రమం ముగిసి రవి వంటింటి వైపు మంచినీళ్ళగ్లాస్‌కని వెళ్ళి, సుగుణ తన అత్తగారై మంగమ్మగారు అరేంజ్ చేస్తున్న ప్లేట్లకేసి చూస్తూ అ ఈ డైలాగ్ విని నిర్ఘాంతపోయాడు.

'లడ్డూలు పెద్దవాళ్ళకు పెద్దవి చిన్నవాళ్లకు చిన్నవి'

—ఎ.ఆర్.స్వామి